RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక : 321- పేజీలు : 6 - వెల: రూ : 3- శనివారం 13 , ఏప్రిల్ 2024

## హై లైట్స్



## కాంగ్రెస్ తీరుపై భగ్గుమన్న మోదీ

రాజస్థాన్ - వాస్తవ తెలంగాణ : రాజస్థాన్‌లోని బార్మర్‌లో శుక్రవారం ఎన్నికల ప్రచార ర్యాలీ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ చొరబాటుదార్లను స్వాగతించిందని, రాజస్థాన్‌లో రామనవమి ఊరేగింపుపై రాళ్లు విసిరిన అల్లరిమూకలకు ఆ పార్టీ ఆశ్రయం కల్పించిందని ఆరోపించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ముస్లిం లీగ్ ముద్రతో ముందుకొచ్చిందని మండిపడ్డారు.దేశ విభజనకు కారణమైన ముస్లిం లీగ్ ముద్ర కాంగ్రెస్ మేనిఫెస్టోపై ఉందని ఆరోపించారు. ఇండియా కూటమిలో మరో పార్టీ భారత అణ్వాయుధాలను తాము ధ్వంసం చేస్తామని మేనిఫెస్టోలో ప్రమాదకర డిక్లరేషన్‌ను పొందుపరిచిందని ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. మన పొరుగున రెండు దేశాలు అణ్వాయుధాలను సమీకరిస్తే మనం మాత్రం మన అణ్వాయుధాలను ధ్వంసం చేయాలా అని ప్రశ్నించారు.భారత్‌ను శక్తిహీనంగా తయారుచేయాలని కూటమి పార్టీలు కోరుకుంటున్నాయా అని ప్రధాని మోదీ నిలదీశారు. ఇక ఈ ర్యాలీలో రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లో మేనిఫెస్టోలో 45 శాతం హామీలను నెరవేర్చామని చెప్పారు. రాజస్థాన్‌లో నీటి సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## వైఎస్ జగన్ నామినేషన్ డేట్ ఫిక్స్!.



అమరావతి - వాస్తవ తెలంగాణ : ఏపీలో ఎన్నికలకు సంబంధించి ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆ వెంటనే నామినేషన్ల స్వీకరణ మొదలుకానుంది. ఈ నేపథ్యంలో మంచి ముహూర్తాల కోసం అభ్యర్థులు వేచి చూస్తున్నారు. అలాగే నామినేషన్ల దాఖలుకు అంతా సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడు నామినేషన్ వేస్తారనే విషయంలో అనేక వార్తలు వస్తున్నాయి. జగన్ నామినేషన్ దాఖలుకు ముహూర్తం ఫిక్స్ అయినట్లు సమాచారం. ఏప్రిల్ 22వ తేదీన జగన్ పులివెందులలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. 22వ తేదీ ఉదయం పదిన్నర సమయంలో పులివెందుల నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా సీఎం జగన్ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు సమాచారం.

## తెలంగాణగృహజ్యోతి పథకంపై క్లారిటీ..




హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ తెలంగాణలో ఇళ్లకు ఉచిత విద్యుత్తు ఇచ్చే గృహజ్యోతి పథకానికి కొత్త లబ్ధిదారుల నమోదు ప్రక్రియను ఎన్నికల కోడ్ కారణంగా నిలిపేశారు. కోడ్ ముగిసిన వెంటనే మళ్లీ కొత్త దరఖాస్తులను ఆమోదిస్తామని డిస్కంలు స్పష్టం చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా 80 లక్షలకు పైగా రేషన్ కార్డులున్నందున మిగిలిన వారు తమపేరు కూడా నమోదు చేయాలని దరఖాస్తులిస్తున్నా.. ఎన్నికల కోడ్ కారణంగా నమోదు ప్రక్రియను నిలిపివేశారు. గత నెలలో జీరో బిల్లు జారీ అయిన 36 లక్షల మందికి ఈ నెలలోనూ యథావిధిగా పథకాన్ని కొనసాగిస్తారు. వీరి బిల్లుల మొత్తం సొమ్ము రూ.125 కోట్ల దాకా ఉంది.. దీంతో పాటు ఏప్రిల్ నెల అవసరాలకు కూడా కలిపి రాయితీ పద్దు కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లు డిస్కంలకు తాజాగా విడుదల చేసింది.గృహజ్యోతి పథకం కింద గత నెలలో మొదటిసారి 36 లక్షల ఇళ్లకు జీరో కరెంటు బిల్లులు జారీ అయ్యాయి. మరో 7 లక్షల ఇళ్ల కనెక్షన్లు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జారీ చేయాల్సి ఉన్నా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్ల సాధ్యం కాలేదు. వీటితో కలిపి రాష్ట్రంలో తొలి నెల 43 లక్షల మందికి ఈ పథకం కింద అర్హత లభించింది. రాష్ట్రంలో మొత్తం 1.20 కోట్లకు పైగా ఇళ్లలో కరెంటు వినియోగం ఉంది. వీటిలో దాదాపు 80 లక్షల ఇళ్లకు ప్రస్తుతమున్న రేషన్‌కార్డుల ప్రకారం గృహజ్యోతి పథకం వర్తిస్తుందని డిస్కంల పరిశీలనలో గుర్తించారు.ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత వచ్చే జూన్‌లో కొత్త దరఖాస్తులను కూడా నమోదు చేస్తే నెలకు దాదాపు రూ.300 కోట్ల వరకూ జీరో బిల్లుల రాయితీ సొమ్మును ప్రభుత్వం డిస్కంలకు చెల్లించాల్సి ఉంటుందని అంచనా ఉంది. వేసవి కావడంతో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో జారీ కానున్న బిల్లులను పరిశీలిస్తే ఒక్కో ఇంటికి ఎంత వినియోగం ఉంటుందో అవగాహన వస్తుందంటున్నారు. 200 యూనిట్లలోపు వాడే ప్రతి ఇంటి కనెక్షన్‌కు రేషన్‌కార్డు ఉంటే జీరో బిల్లు తప్పకుండా ఇస్తామని, ఇందులో ఎలాంటి ఆంక్షలు లేవని చెబుతున్నారు.

## సీఎం జగన్ బస్సు యాత్రకు వెల్లువలా జనం.



సత్తెనపల్లి –వాస్తవ తెలంగాణ : ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర శుక్రవారం ఉమ్మడి గుంటూరు జిల్లాలో కొనసాగుతుంది. సత్తెనపల్లి , మేడికొండూరు మీదుగా యాత్ర సాగుతుంది. ఏటూకూరు బైపాస్ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తారు. సభ అనంతరం సీఎం జగన్ నంబూరులో రాత్రికి బస చేస్తారు. వైఎస్ జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్ర ధూళిపాళ్ల నుంచి ప్రారంభమవుతుంది. సత్తెనపల్లి, కోర్రపాడు, మేడికొండూరు, పేరేచెర్ల జంక్షన్, నల్లపాడు మీదుగా హౌసింగ్ బోర్డు వద్దకు చేరుకుని భోజన విరామం తీసుకుంటారు జగన్. అనంతరం చుట్టుగుంట సర్కిల్, వీఐపీ రోడ్ మీదుగా సాయంత్రం ఏటుకూరు బైపాస్ సభ ప్రాంగణంకు చేరుకుని బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. సభ ముగిశాక తక్కెలపాడు బైపాస్, పెదకాకాని బైపాస్, వెంగళ్ రావు నగర్, నంబూరు క్రాస్ మీదుగా నంబూరు బైపాస్‌కు చేరుకుంటారు. రాత్రికి అక్కడ బస చేస్తారు జగన్.ఏ పదమూడో రోజు సీఎం జగన్ బస్సు యాత్ర గుంటూరు జిల్లాలో కొనసాగుతుంది..ఇవాళ ధూళిపాళ్ల నుంచి బయలుదేరిన సీఎం%గా%సత్తెనపల్లి, కొర్రపాడు, మేడికొండూరు, పేరేచర్ల జంక్షన్, నల్లపాడు మీదుగా హౌసింగ్ బోర్డు దగ్గరకు చేరుకుంటోంది. అక్కడ భోజన విరామం తర్వాత ఏటుకూరు బైపాస్ బహిరంగ సభకు చేరి ప్రసంగిస్తారు. సభ అనంతరం తక్కెలపాడు బైపాస్, పెదకాకాని, వెంగళ్ రావు నగర్ మీదుగా నంబూరు బైపాస్ దగ్గరకు వెళతారు. రాత్రికి నంబూరులోనే బస చేస్తారు సీఎం జగన్.ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి టీడీపీ, బీజేపీకి గుడ్‌బై చెబుతూ, పలువురు నేతలు వైసీపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే కోత్తకోట ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజను సీఎం జగన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఏపీ ఇంటర్ ఫలితాలు.

### ఫస్టియర్‌లో 67 శాతం, సెకండియర్‌లో 78 శాతం ఉత్తీర్ణత




అమరావతి - వాస్తవ తెలంగాణ : ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాలు (%ుూ ×త్‌వతీ =వంబశ్రీం%) విడుదలయ్యాయి. తాడేపల్లిలోని ఇంటర్మీడియట్ విద్యా కార్యాలయంలో ఇంటర్ బోర్డ్ కార్యదర్శి ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ ఫస్టియర్‌లో 67 శాతం మంది ఉత్తీర్ణులవగా, రెండో సంవత్సరంలో 78 శాతం ఉత్తీర్ణత నమోదయింది. మొదటి సంవత్సరం ఫలితాల్లో 84 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలువగా, 81 శాతంతో గుంటూరు, 79 శాతంతో ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో ఉంది. ఇక సెకండియర్ ఫలితాల్లో 90 శాతంతో కృష్ణా జిల్లా ప్రథమస్థానంలో ఉండగా, 87 శాతంతో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు ద్వితీయస్థానం, 84 శాతంతో విశాఖ జిల్లాకు తృతీయస్థానంలో నిలిచింది.కాగా, ఏపీలో ఇంటర్ పరీక్షలు మార్చి 1 నుంచి 20 వరకు జరిగిన విషయం తెలిసిందే. ప్రథమ సంవత్సరానికి సంబంధించి 5,17,617, ద్వితీయ సంవత్సరం 5,35,056 మంది పరీక్ష ఫీజు చెల్లించగా.. వీరిలో 9,99,698 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలు ముగిసిన 22 రోజుల వ్యవధిలోనే ఫలితాలను విడుదల చేశారు. కాగా, ఫలితాలను ఇంటర్‌బోర్డ్ అధికారిక వెబ్‌సైట్ %ఠ్ఠిజూం://తీవంబశ్రీంఎఅవ.ఖజూ.స్త్రశీజ.అఅ% లో చూడవచ్చు.

## కేసీఆర్ నుంచి రాజయ్యకు పిలుపు..



వరంగల్ అభ్యర్థిగా ప్రకటించే ఛాన్స్!

హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ :తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రధాన పార్టీలు దూకుడు పెంచుతున్నాయి. గెలుపు కోసం తీవ్ర కసరత్తులు చేస్తున్నాయి. అయితే చాలా చోట్ల అభ్యర్థులను ఫిక్స్ చేసినప్పటికీ కీలక స్థానాలు పెండింగ్ లో ఉన్నాయి. దీంతో పార్టీలు వ్యూహాత్మంగా అడుగులు వేస్తూ అసంతృప్తి లేకుండా వ్యూహ రచన చేస్తున్నాయి. అయితే తెలంగాణ ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ ఇతర పార్టీల కంటే ముందుగానే లోక్ సభ అభ్యర్థులను ఖరారు చేసింది. అయితే వరంగల్ బరిలో స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యాకు టికెట్ ఇవ్వగా చివరి టైంలో ఆమె కాంగ్రెస్ లో చేరి బీఆర్ఎస్ కు షాక్ ఇచ్చింది.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఎంపికపై ఆచితూచి అడుగులు వేస్తున్నారు. అయితే తాజాగా మాజీ ఎమ్మెల్యే రాజయ్యకు కేసీఆర్ నుంచి పిలుపు వచ్చింది. కొద్దిసేపటి క్రితమే ఎర్రవల్లి ఫామ్ హౌస్ కు బయలుదేరారు. ఇద్దరి మధ్య సుదీర్ఘ చర్చలు జరిగే అవకాశం ఉంది. అన్నీ కుదిరితే కేసీఆర్ వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే రాజయ్యను ప్రకటించే అవకాశాలున్నాయి.కాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు-2023లో ఘోర పరాజయం తర్వాత బీఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ తగులుతున్నాయి. అయితే లోక్సభ ఎన్నికలకు ముందు మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య పార్టీకి రాజీనామా చేసినట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే వరంగల్ లోకసభ సీటును ఆశించిన రాజయ్య పార్టీ నాయకత్వం స్పందించకపోవడమే ఆ నిర్ణయానికి కారణమని అప్పట్లో వార్తలొచ్చాయి. అయితే అనూహ్యంగా కడియం కావ్యా కాంగ్రెస్ లోకి వెళ్లడంతో మళ్లీ రాజయ్య రేసులోకి వచ్చారు.

వాస్తవ తెలంగాణ

అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి



## ఎమ్మెల్సీ కవితకు మూడు రోజుల సీబీఐ కస్టడీ



డిల్లీ - వాస్తవ తెలంగాణ : న్యూఢిల్లీ : మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మూడు రోజుల పాటు సీబీఐ కస్టడీ విధిస్తూ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తీర్పునిచ్చింది. కోర్టు తీర్పుతో ఏప్రిల్ 15వ తేదీ వరకు ఆమె సీబీఐ కస్టడీలో ఉండనున్నారు. ఏప్రిల్ 15న ఉదయం 10 గంటలకు తిరిగి కోర్టులో హాజరుపరచాలని ఢిల్లీ కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరగా.. కేవలం మూడు రోజుల కస్టడీకి మాత్రమే కోర్టు అనుమతించింది. దీంతో కవితను రౌజ్ అవెన్యూ కోర్టు నుంచి సీబీఐ ప్రధాన కార్యాలయానికి అధికారులు తరలించనున్నారు. నేటి నుంచే మూడు రోజుల పాటు కవితను సీబీఐ విచారించనుంది.

## మల్లికార్జున గుప్తను పరామర్శించిన
# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**సైనిక్ పురి, ఏప్రిల్ 12 (వాస్తవ తెలంగాణ):** బాధపడుతూ శ్రీకర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కి చెందిన మల్లికార్జున గుప్త ని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ అసెంబ్లీ పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలు
### - మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



**ఉప్పల్, ఏప్రిల్ 12(వాస్తవ తెలంగాణ ):** పార్లమెంట్ ఎన్నికల సమయం 31 రోజులే ఉండడంతో అధికారులు పనులను వేగవంతం చేస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. 508 కంట్రోల్ యూనిట్లు, 508 బ్యాలెట్ యూనిట్లు, 569 వీవీప్యాట్లను ఆన్ లైన్ ద్వారా కేటాయించినట్లుగా వెల్లడించారు. ఎలాంటి తప్పులు జరగకుండా అన్నీ దగ్గరుండి చూసుకుంటున్నట్లు కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి పార్టీ వారు పాటించాలని చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈసీ సూచించిన విధంగానే నడుచుకోవాలని కోరారు

## మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు పై ధీమా వ్యక్తం చేసిన ఉప్పల్ బిజెపి నాయకులు







**ఉప్పల్, ఏప్రిల్ 12(వాస్తవ తెలంగాణ ):** మల్కాజ్ గిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా ఉప్పల్ నేతలు శుక్రవారం కలిసి ఉప్పల్ నియోజకవర్గం లో పార్టీ పటిష్టత కోసం చర్చించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజవర్గం లో పార్టీ పటిష్టం చేయాలని , ప్రజలందరిని ఏకతాటి పై తీసుకురావాలని, మోదీ ని మరోసారి ప్రధాని ని చేయాలని , మల్కాజ్ గిరి పార్లమెంట్ అత్యధిక మెజారిటీ తో గెలిచి మోడీకి బహుమతి గా ఇవ్వాలని సూచించారు , ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ తప్పకుండా పార్టీ పటిష్టత కోసం పని చేస్తామని మల్కాజ్గిరి పార్లమెంట్ సీటు గెలుపు కోసం కృషి చేస్తామని నియోజకవర్గం లోని ప్రతి డివిజన్ లో పటిష్టం చేస్తూ ప్రతి గడప గడపకి మోదీ పథకాలు, ఈటల రాజేందర్ మల్కాజ్గిరి పార్లమెంట్ లో గెలుపు దిశగా పనిచేస్తామని వెల్లడించారు .ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం బిజెపి నాయకులు ఎనుముల మహేష్ కుమార్,ప్రవేశ కుమార్ భరద్వాజ్ , మర్రి మోహన్ రెడ్డి, మార్నేని ఫణీందర్, వినోద్ కుమార్, బెక్కరి రవీందర్ రెడ్డి , గడ్డం సాయి కిరణ్ , ఏనుగు సీతారాం రెడ్డి, చంద్రమౌళి , సత్యనారాయణ , శ్రీకాంత్ రెడ్డి, రమేష్ యాదవ్ , దోడి యాదగిరి , రాజేశ్వర్ , జ%శీ%గా బాలరాజ్ , నరేష్ ముదిరాజ్ ,బొజ్జ పవన్ , ఇళీటం నర్సింహా

## ఉదయగిరిలో దాహార్తి తీర్చిన
# పంచాయతీ అధికారులు



ఉదయగిరి –వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని ఎస్టీ కాలనీ మంగలి కాలనీ బీసీ కాలనీ వాసులకు దాహార్తిని పంచాయతీ అధికారులు తీర్చారు శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశాల మేరకు ఆయా కాలనీలో వాటర్ ట్యాంకుల ద్వారా పిఓపిఆర్డి ఎన్ మల్లికార్జున్ పంచాయతీ సర్పంచ్ సామ్రాజ్యం కార్యదర్శి షేక్ కరిముల్లా ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడ నీటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు

## వెంకట్రావు పల్లి లో వైసీపీ ఇంటి ఇంటి ప్రచారం



ఉదయగిరి –వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండల పరిధిలోని వెంకట్రావుపల్లి గ్రామంలో వైసిపి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ మండల కన్వీనర్ గానుగ పంట ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను అందజేశారు త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ విజయానికి తోడ్పాటు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మహిళ అధ్యక్షురాలు మన్యం వెంకటమ్మ చిన్న బాల్రెడ్డి రమణయ్య మహేష్ గురయ్యా మోషే బాలబుల్ రెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల ప్రచారం చేసిన
# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ..





బాపట్ల జిల్లా – వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :చీరాల మునిసిపాలిటీ 9వ వార్డులో చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ కి మద్దతుగా ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయవసిందిగా గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించిన....కరణం గీతా....గోరంట్ల సుధరాణి...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రియతమా ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలన్న పేద ఇళ్లల్లో మరింత వెలుగులు నిండాలన్న మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గెలవాలని,చీరాల ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ బాబు కి అమూల్యమైన ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని,అలానే బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్, గొర్రెముచ్చు సోనీ, గట్టు జగదీష్,గొర్రెముచ్చు రాజేష్, మల్లెల మేరీ,10వ వార్డు కౌన్సిలర్-క్లస్టర్-2 మహిళా అధ్యక్షురాలు,గోలి స్వాతి రవి,క్లస్టర్-1 మహిళా అధ్యక్షురాలు ఈశర్ల సుజాత,కో ఆప్షన్ సభ్యులు షేక్ ఫాతిమా,కోడూరి నాగజ్యోతి,చీరాల మండలం మహిళా అధ్యక్షురాలు శీలం వెంకటేశ్వరమ్మ,చైర్మన్,వైస్ చైర్మన్,మునిసిపల్ కౌన్సిలర్లు,వార్డు ఇన్చార్జిలు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు,మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సూర్యలంక, వాడరేవు, రామాపురం సముద్రతీరాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ అధికారులు





బాపట్ల జిల్లా – వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : ముస్లిం సోదర, సోదరీమణులు నెల రోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్షలు చేసి వాటిని విరమించి ఏప్రిల్ 11న 'ఈద్ ఉల్ ఫితర్' (రంజాన్ పండుగ) జరుపుకున్న మరునాడు సముద్రతీరాలకు వచ్చి స్నానాలు ఆచరించడం ఆనవాయితీగా వస్తున్నది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 12న శుక్రవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు బాపట్ల జిల్లాలోని సూర్యలంక, వాడరేవు, రామాపురం సముద్రతీరాలలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినారు.
పోలీస్ అధికారులు, సిబ్బంది సముద్రతీరాలలో గస్తీ తిరుగుతూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా నిత్యం పర్యవేక్షిస్తు, సముద్రంలో నిర్దిష్ట లోతును దాటి వెళుతున్న వారిని ఎప్పడికప్పుడు అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా హెచ్చరిస్తూ అప్రమత్తం చేసినారు. ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేసి, సముద్ర స్నానానికి వచ్చిన యాత్రికులు ప్రశాంత వాతావరణంలో ఆహ్లాదకరంగా గడిపి, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేవిధంగా పటిష్ట చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పీ సిహెచ్.మురళీకృష్ణ సూర్యలంక సముద్రతీరంలో తీసుకున్న భద్రత ఏర్పాట్లను బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై.శ్రీహరి, మెరైన్ సిఐ పవన్ కిషోర్ లతో పాటు స్వయంగా పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలుసూచనలు చేసినారు.

## పర్చూరు నియోజకవర్గంలో
# 21 మంది వాలంటీర్ రాజీనామా .



బాపట్ల జిల్లా పర్చూరు – వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : చినగంజాం మండలం సంతరావూరు గ్రామానికి చెందిన 21 మంది గ్రామ వాలంటీర్లు కొల్లా వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో వారి పదవులకు రాజీనామా చేశారు. అలాగే చినగంజాం మండలం కడవకుదురు గ్రామానికి చెందిన 7 మంది గ్రామ వాలంటీర్లు రాజీనామా చేశారు. చినగంజాం మండల ఎంపీడీవో సమక్షంలో వీరందరూ వారి రాజీనామా లేఖలను సమర్పించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో మే నెల 13వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మరల ముఖ్యమంత్రి గా గెలిపించుకునేందుకుమరియు పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవనీయులు యడం బాలాజీ వాటిని ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు వారు రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసేందుకు గ్రామ వాలంటీర్ జాబు అడ్డు కాకూడదని అందుకే రాజీనామా చేస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లతో పాటుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. !

## ఇంటర్ ఫలితాల్లో
# ప్రగతి విద్యార్థుల హవా



ఉదయగిరి – ఏప్రిల్వాస్తవ తెలంగాణ ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఉదయగిరి లోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థుల హవా కొనసాగింది. జూనియర్ ఇంటర్ బైపీసీలో కే ధనలక్ష్మి 440 మార్కులకు గాను 431, ఎంపీసీలో కే యోగేశ్వర్ రెడ్డి470 మార్కులకు గాను 452, షేక్ రహమతుల్లా447, మసీర 442, మహమ్మద్ జుబేర్ 439, జహీర్436,కనీఫా 421, షీరిన్ 419, నాజీరా416,నిహారిక 414, హసీబా402మార్కులు సాధించారు.సీనియర్ ఇంటర్ ఎంపీసీ లో జాహ్నవి957, మసీహ 950, రోషన్ 923, సుప్రియ 918, ఖాన్సా 908, బైపీసీ విభాగంలో మేఘన 955, హబీబా 938, ఖలీల్ 931, సునీల్ 935, సమ్రిన్ 921 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులను ఆయన అభినందించారు. అలాగే కళాశాల అధ్యాపక బృందాన్ని కూడా ఆయన అభినందిస్తూ ఎంతో క్రమశిక్షణతో విలువలతో కూడిన విద్యను అందించడమే తమ కళాశాల లక్ష్యంగాతెలిపారు.

## స్థల ఆక్రమణ పై అధికారులకు

# ఫిర్యాదు చేసిన గ్రామస్తులు



ఉదయగిరి ఏప్రిల్ -వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల పరిధిలోని గంగుల వారి అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన గ్రామనత్వం భూమిని అదే గ్రామానికి చెందినదాసినేని సుబ్బరాయుడు, దాసినేని వెంకటరమణయ్య ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారని శుక్రవారం గ్రామస్తులుఅధికారులకు ఫిర్యాదు చేశారు. పంచాయతీకి సంబంధించిన స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని గ్రామంలో తొందర్లో జరగబోయే సీతారాముల స్వామి కళ్యాణ ఉత్సవంలో భాగంగా ఊరేగింపు రథం తిరిగేందుకు కానీ ఇతర వాహనాలు తిరిగిందుకు కానీ అవకాశం లేకుండా పోయిందని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని మండల స్థాయి అధికారులు జోక్యం చేసుకొని గ్రామానికి సంబంధించిన స్థలంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేయాలని గ్రామస్తులు కోరారు.

## కొండాయపాలెం పంచాయతీ

# వాలంటీర్స్ ముక్కుమ్మడి రాజీనామా



ఉదయగిరి -వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం సచివాలయం పరిధిలో గల వాలంటీర్లు ముక్కుముడి రాజీనామాకు సిద్ధమయ్యారు శుక్రవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమము ఫలాలు సేవ దృక్పథం తో సేవ చేయలేని ఈ ఉద్యోగం మాకొద్దు అని కుల మతాలకు అతీతంగా రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా సేవా కలిగే భాగ్యం లేనందున ఇలాంటి పరిస్థితులలో మేము సేవ చేయలేక పోయాం అనే ఆలోచనతో వాలంటీర్లు అందరూ స్వచ్ఛందంగా రాజీనామాలు చేసి నట్లు వాలంటీర్లు తెలిపారు ఈ రాజీనామా పత్రాలు ఈ ఓ పి ఆర్ డి ఎన్ మల్లికార్జున కు పంచాయతీ కార్యదర్శి నాగుర్ బి సమక్షంలో అందజేశారు సచివాలయానికి గుడ్ బాయ్ చెప్పి వెళ్లారు

## ప్రతిరోజు తప్పనిసరిగా

# వాటర్ భెల్ 3 సార్లు మ్రోగించాలి



ఉదయగిరి -వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 1షేక్ మస్తాన్ వలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గంగిరెడ్డిపల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి వారు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రభుత్వ నిబంధన మేరకు ప్రతిరోజు ప్రతి పాఠశాలలో మూడు సార్లు వాటర్ బెల్ మోగించి విద్యార్థులచే మంచినీరు త్రాగించే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని మరియు ఒంటిపూట బడుల దృష్ట్యా ప్రతి విద్యార్థి ఎండలో తిరగకుండా ఇంటిలోనే ఉండాలని విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని తెలియజేసి మధ్యాహ్నం భోజనమును పరిశీలిస్తూ ప్రతిరోజు మెనూ ప్రకారం తయారు చేయాలని విద్యార్థులను తమ పిల్లలుగా భావించి ప్రతిరోజు రుచి శుచి కరముగా భోజనము తయారు చేయాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. నాడు నేడు పనులను పరిశీలిస్తూ నాణ్యమైన వస్తువులను వాడుతూ నాణ్యతగా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ముఖ్యంగా సాధారణ ఎన్నికల నేపథ్యంలో పాఠశాలల్లో ఉన్న ప్రతి పోలింగ్ స్టేషన్స్ నందు ఎలక్ట్రిఫికేషన్, ఫ్యాన్స్, ట్యూబ్ లైట్స్ మరియు తలుపులు కిటికీలు ఏ విధమైన మరమ్మతులు ఉన్నయెడల సక్రమంగా ఉండే విధంగా మరమ్మత్తులు చేయించాలని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి అంగనవాడి కేంద్రంలోని 5० వయస్సు నిండిన విద్యార్థులను తప్పనిసరిగా ఒకటవ తరగతి చేరే విధంగా అంగన్వాడి సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాలంటీన జ్యోతి అంగన్వాడి కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.ష్ర

# రోడ్డుకు ఇరుట్కపులా చెట్టు తొలగించండి



ఉదయగిరి - ప్రతినిధి : ఉదయగిరి మండల పరిధిలోని గండి పాలెం వెళ్లే మార్గంలో జి కొండారెడ్డిపల్లి కొత్తపల్లి సమీపంలో కరెంటు మెయిన్ లైన్ విద్యుత్ స్తంభాల క్రింద కంప కర్ర చెట్టు ఉన్నాయి వీటిని తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు గాండిపాలెం సబ్ స్టేషన్ నుండి ఈ మెయిన్ లైన్ ద్వారా గ్రామాలకు కరెంటు సరఫరా అవుతుంది లై న్ క్రిందనే ఏపుగా కంప కర్ర చెట్టు పెరిగి వుండడం తో ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు అనుకుంటున్నారు

# చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం

## చేసిన టిడిపి కార్యకర్తలు



బాపట్ల జిల్లా - వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు చీరాల ఎన్డీఏ అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య ని మర్యాదపూర్వకంగా కలిసిన విభిన్న ప్రతిభావంతులు, అనంతరం దివ్యాంగులకు 6000 పెన్షన్ వృద్ధులకు వితంతువులకు 4000 పెన్షన్ వాగ్దానం చేసిన నారా చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు బందు గురవయ్య ప్రధాన కార్యదర్శి రమేష్ జనసేన నాయకులు గోగిన ఆది శేషు వెంకటేశ్వర్లు వెంకటరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ నుండి టిడిపిలో చేరిన కార్యకర్తలు..

బాపట్ల జిల్లా - వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిమ్మారెడ్డి పాలెం కు చెందిన రెడ్డి సామాజిక వర్గం నుండి పిట్ల వసంతరెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైసీపి నుండి టీడీపిలోకి చేరారు. బాపట్ల నియోజక వర్గ టీడీపీ,జనసేన,బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ పార్టీ కండువాను కప్పి వారిని పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారి పేర్లు గంజరబోయిన వెంకట రెడ్డి, గంజిబోయిన ముసలా రెడ్డి, గంజరబోయిన రామిరెడ్డి, గంజరబోయిన శ్రీనివాసరెడ్డి, గంజరబోయిన వెంకయ్య స్వాములు రెడ్డి, గంజరబోయిన నాగేశ్వరరెడ్డి, గంజరబోయిన చిన కొండలరెడ్డి, దొంతిరెడ్డి హరిబాబు రెడ్డి, దోమ నాగేంద్ర రెడ్డి, దోనె జయరామి రెడ్డి, పిట్టల ఏడుకొండల రెడ్డి, గంజిబోయిన సుబ్బారెడ్డి, గంజిబోయిన ఏడు కొండల రెడ్డిలు



# మర్రిపాడు మండలంలో 24మంది వలంటీర్లు రాజీనామా..





మర్రిపాడు(ఇదినిజం ప్రతినిధి ):వైసీపీగెలుపుకోసం వలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు మండలంలో శుక్రవారం మర్రిపాడు, చిలకపాడు గ్రామ సచివాలయాల్లో ఒక్కొక్కరు, అల్లంపాడు సచివాలయంలో ఇద్దరు వలంటీర్లు, పల్లవోలు సచివాలయం లో 4, చిన్నమాచనూరుసచివాలయంలో 16మంది తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ మనోహర్ రాజుకు అందజేశారు.రాజీనామచేసిన వలంటీర్లు సోమవారంవరకు ఎటువంటి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని ఎంపీడీఓ అన్నారు.వాలంటీర్లు తమ వ్యక్తి గత సెల్ ఫోన్ లలో ప్రభుత్వ యాప్ లు ఉంచకూడదని తెలియజేసారు.

# అధికార పార్టీ నేతల కనుసనల్లోనే మైనింగ్ అధికారులు

## -మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



గూడూరు,ఏప్రిల్ 12(వాస్తవ తెలంగాణ )బీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ జిల్లా మైనింగ్ అధికారులు అధికార పార్టీ నేతల కనుసనల్లోనే పనులు చేస్తున్నారని గూడూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ఆరోపించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలతో కలిపి నిర్వహించిన విలేకరుల సమావేశంలో సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ పరిధిలో క్వార్ట్జ్, పలస్పర్ వ్యాపారం చేస్తున్నటువంటి సుమారుగా 100 ఎండియల్ లు ఉన్నప్పటికీ, అధికార పార్టీ నేతలకు సంబంధించి శిస్తు చెల్లిస్తున్నావంటి ఐదు,ఆరు ఎండియల్ లుకు మాత్రమే వారు వ్యాపారం చేసుకునే విధంగా ఏర్పాటుచేసి మిగిలిన వారి అందరి ఎండియల్ లు వ్యాపారం చేసుకోకుండా నిలుపుదల చేయడం దారుణమైన విషయమని.., ప్రస్తుతం రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ ఇంకా అధికార పార్టీ నేతలు చెప్పినట్టు మైనింగ్ అధికారులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ప్రతి ఎండియల్ వ్యాపారస్తులు దగ్గర సుమారుగా 50 నుంచి 75 మంది దినసరి కూలికి వెళుతుంటారని నేడు ఆ కూలి పనులు చేసుకుంటున్నా వారి పొట్ట కొట్టడం ఈ అధికార పార్టీకే చెల్లిందని దుయ్యబట్టారు. కొంతమంది ప్రవేట్ వ్యక్తులు ఎగుమతి అవుతున్న పలస్పర్,క్వార్ట్జ్ లారీలను మార్గమధ్యంలో ఆపి వారికి శిస్తు కట్టారా లేదా అని పరిశీలించుకుని బహిరంగ దందా చేస్తుంటే పోలీసు వారు కూడా నిమ్మకు నీరుతున్నట్టు వ్యవహరించడం సరైనది కాదన్నారు. జిల్లా డిఎమ్ఓ ఇప్పటికైనా మేలుకొని జరుగుతున్నటువంటి అక్రమ దందాను ఆపకుంటే ఎండియల్ వ్యాపారస్తులతో కలిసి పోరాటానికి సిద్ధమవుతామని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆరోజు మీరు కేసులలో చిక్కుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జనసేన జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ మాట్లాడుతూ అధికార పార్టీ ఆగడాలకు దినసరి కూలీ పనులు చేసుకుంటున్నటువంటి పేదవారు నష్టపోతున్నారని ఈ అక్రమ దందా కోసం అధికార పార్టీకి చెందిన కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు గూడూరు రెండో పట్టణంలో ఒక ఆఫీసు కూడా తెరిచి ఉన్నారని ఇప్పటికైనా జిల్లా డీఎంవో మరియు పోలీసు వారు వారి పైన దృష్టి సారించుకుంటే కూటమి ద్వారా ఉద్యమం చేపట్టవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి గిద్దలూరు మనోజ్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు రహీం ఇబ్రాయిల్ నాలి మధుసూదన్ యాదవ్ మేక శివ కుమార్ యాదవ్ రావురూ సురేంద్ర,జనసేన నాయకులు పేటేటి చంద్రనీల్ తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవాన్ని తలపించిన వేగేశన ప్రచారం



బాపట్ల జిల్లా - వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : కర్లపాలెం మండలం పెదపులుగు వారి పాలెంలో తెలుగు దేశం సంకీర్ణ కూటమి చేపట్టిన ప్రచారంలో భాగంగా ప్రజలు, అభిమానులు, కార్యకర్తల నుండి విశేష స్పందన లభించింది. అడుగడుగునా అభిమానుల జయ, జయ ద్వానాలతో ప్రచారం విజయోత్సవాన్ని తలపించింది. అక్కడ ఎవరి ముఖంలో చూసినా విజయ దరహాసమే, ఎటు చూసినా? పసుపు పూలవనమా? అన్నట్లు ప్రచార పర్వం సాగింది. ప్రచారంలో భాగంగా బాపట్ల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ వారి వెనుక ఊరు ఊరే కదిలొచ్చింది. ఈ దృశ్యాన్ని చూసిన వారెవరికైనా? ఇది ప్రచారమా? లేక విజయోత్సవ సంబరమా? అని అనిపించిందంటే? నరేంద్ర వర్మ వారి విజయం కోసం జనం ఎంత? ఉత్సుకతతో ఎదురు చూస్తున్నారో? అర్ధమవుతుంది. అయిదేళ్ల వైసీపి పాలనలో అభివృద్ధి లేదు, రోడ్ల సౌకర్యాలు లేదు, తాగునీరు, సాగు నీరుకోసం మాట్లాడుకోవడమే అనవసరం. అదే విధంగా కట్టావాద, మర్రికట్టవ, నర్రావారిపాలెం, తుమ్మలపల్లిలో సైతం ప్రజలు ప్రచార రథానికి ఎదురొచ్చి, సైన్యమై ,సేనానికి స్వాగతం పలికిన చందంగా అడుగడుగునా జననీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ పెద పులుగు వారి పాలెం అంటే? తన సొంతూరితో సమానమన్నారు. ఓరు గంటి రెడ్లు అధికంగా ఉన్న ఈ ప్రాంతం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తన సొంత నిధులతో రవాణాకి అయ్యే అయిదు రూపాయల్ని మాత్రమే తీసుకుంటూ ఈ ఊరి ప్రజల దాహార్తిని కొన్నేళ్లుగా తీరుస్తుంటే, ఎమ్మెల్యే కోన రఘుపతి దీన్ని కూడా రాజకీయం చేయడమే కాకుండా నాపై విమర్శలు చేశారన్నారు. నాది పెట్టే చెయ్యే గాని సహాయాన్ని, సేవను రాజకీయం చేయాల్సిన అవసరం తనకు లేదన్నారు. తన ఫ్యాక్టరీలను మూసివేస్తే, వాటిని మళ్లీ తెరవడానికి నరేంద్ర వర్మ ఆస్తులను అమ్ముకోవలసి వస్తుందని కోన రఘుపతి చెప్పిన మాటలకు బదులిస్తూ అవసరమైతే? ప్రజలకోసం తన ఆస్తుల్ని అమ్ముకోడానికైనా సిద్ధమేనన్నారు. కోన రఘుపతిలా వాడు, వీడు అని పిలిచే కుసంస్కారాన్ని నా తల్లిదండ్రులు నాకు నేర్పలేదన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ గ్రామానికి, తాగునీళ్లు, సాగు నీళ్లకు ఇబ్బంది లేకుండా ప్రతి ఇంటికీ కులాయి సదుపాయం కల్పించి రెండు పూటలా మంచినీళ్లందిస్తానని హామీ ఇచ్చారు, రోడ్లు, పారిశుద్యం, కాలువల నిర్వహణతో పాటు, అభివృద్ధి, సంక్షేమాలన్నింటిని ప్రజలకందిస్తామన్నారు. మరీ ముఖ్యంగా ఓరుగంటి రెడ్ల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓరుగంటి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. సైకిల్ గుర్తుకి ఓటేసి సంకీర్ణ కూటమిని గెలిపించాలని నరేంద్ర వర్మ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు, నీటి సరఫరా సమీక్షలో సీఎం రేవంత్ సీరియస్.. అలా చేస్తే కఠిన చర్యలు..



రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్సు రద్దు చేయాలని, కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్టో పెట్టాలని సీఎం ఆదేశించారు. సీఎంతో పాటు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై సమీక్షించారు.కొన్ని చోట్ల తేమ ఎక్కువగా ఉందని చెప్పి వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, అందుకే ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చే ముందు ఆరబెట్టాలని ముఖ్యమంత్రి రైతులకు విజ్ఞప్తి చేశారు. నేరుగా కళ్లాల నుంచి వడ్లను మార్కెట్లకు తరలిస్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుందని.. ఒకటి రెండు రోజులు ధాన్యాన్ని ఆరబెట్టి మంచి రేటు పొందాలని సీఎం సూచించారు. ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డుల్లోనే తగిన ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వడ్ల దొంగతనం జరుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అన్ని జిల్లాల్లో కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ఏ రోజుకారోజు రాష్ట్ర స్థాయి నుంచి పర్యవేక్షించాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు పలు జిల్లాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించాలని సూచించారు. తాగునీటి సరఫరాకు ఉమ్మడి జిల్లాలకు నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. వడగండ్ల వానలు వచ్చినా ఇబ్బంది లేకుండా అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల టైమ్ కావటంతో కొన్ని చోట్ల రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తప్పుడు ఫిర్యాదులు, ఉద్దేశపూర్వక కథనాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. అటువంటి వాటిపై వెంటనే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని సీఎం ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా రాబోయే రెండు నెలలు మరింత కీలకమని సీఎం అప్రమత్తం చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఎక్కువ నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ ప్రజల అవసరాలకు సరిపోవటం లేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అప్పటి కంటే భూగర్భ జల మట్టం పడి పోవటంతో ప్రజలు కేవలం నల్లా నీటిపైనే ఆధారపడటంతో ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ఫిర్యాదు వచ్చినా వెంటనే అక్కడ తాగునీటి సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని సూచించారు. ఏ రోజుకారోజు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సారధ్యంలో మిషన్ భగీరథ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్తు శాఖ అధికారులు తాగునీటి సరఫరాపై సమీక్ష జరపాలని సూచించారు.ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలని, అక్కడ సమస్యను పరిష్కరించే చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించారు. హైదరాబాద్లో తాగునీటి సరఫరాకు ఢోకా లేకుండా, మరింత డిమాండ్ పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని హైదరాబాద్కు తెచ్చుకోవాలని, అందుకు తగిన ఏర్పాట్లు వెంటనే చేయాలని ఆదేశించారు. ఇటు సింగూర్ నుంచి నీటి సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. కృష్ణా బేసిన్లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సీఎం అధికారులకు సూచించారు.హైదరాబాద్ లో ఇటీవల సిబ్బంది అత్యుత్సాహంతో ఒకచోట తాగునీటి సరఫరా నిలిచి పోయిందని ఈ సందర్భంగా సీఎం దృష్టికి వచ్చింది. ఉద్దేశ పూర్వకంగా తాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అకారణంగా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అటువంటి ఉద్యోగులపై ఉదాసీనంగా వ్యవహరిస్తే అధికారులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## రైల్వే 'సూపర్ యాప్' వస్తోంది.. అన్ని సౌకర్యాలు ఒకే చోట




భారతీయ రైల్వేలు దేశానికి గుండెకాయలాంటిది. దేశంలోని ఒక మూలను మరొక మూలకు కనెక్ట్ చేయడంలో ఇది చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. గత కొన్నేళ్లుగా రైల్వే అనేక సమస్యలకు టెక్నాలజీ ద్వారా పరిష్కారాలను కనుగొంటోంది. ప్రతి సమస్యకు ప్రత్యేక యాప్ ఉండటం వల్ల ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతుందని భారతీయ రైల్వే శాఖ గుర్తించింది. అందుకే ఓ సూపర్ యాప్‌ని డెవలప్ చేస్తున్నారు అధికారులు. ఈ సూపర్ యాప్ రైల్వే అందించే అన్ని సేవలను ఒకే చోట ప్రజలకు అందించబోతోంది. దీంతో ప్రయాణికులకు చాలా సౌకర్యంగా ఉంటుంది.భారతీయ రైల్వే ఈ సూపర్ యాప్ సాంకేతికంగా చాలా అధునాతనంగా ఉంటుందని అధికారులు తెలిపారు. దాదాపు అన్ని సేవలను ఒకే దాని క్రిందకు తీసుకురావడానికి పని చేస్తోంది. దీని ద్వారా ఒకే చోట టికెట్ బుకింగ్, రైలు ట్రాకింగ్ వంటి అనేక సేవలు పొందవచ్చు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు దీన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇది కాకుండా, భారతీయ రైల్వే టికెట్ వాపసు కోసం 24 గంటల సేవను కూడా ప్రారంభించబోతోంది. దీనివల్ల టికెట్ రద్దు సౌకర్యం మరింత సౌకర్యవంతంగా, వేగంగా ఉంటుంది.ప్రస్తుతం,రైల్ కనెక్ట్ యాప్ భారతీయ రైల్వేలలో అత్యంత ప్రజాదరణ పొందిన మొబైల్ అప్లికేషన్. ఇది దాదాపు 10 కోట్ల డౌన్‌లోడ్‌లను కలిగి ఉంది. ఇది కాకుండా, అనేక ఇతర యాప్‌లు కూడా పని చేస్తున్నాయి. ఈ యాప్‌లన్నింటినీ ఒకే అప్లికేషన్‌లోకి చేర్చేందుకు రైల్వే ప్రయత్నిస్తోంది. కోల్‌కతా మెట్రో మొబైల్ యాప్‌ను 4 లక్షల మందికి పైగా ఉపయోగిస్తున్నారు. దీనిని సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ (%జ=×ూ%) అభివృద్ధి చేసింది. ప్రయాణికులకు చాలా సౌకర్యవంతంగా ఉంది. సూపర్ యాప్ కూడా వన్ స్టాప్ సొల్యూషన్ కావాలని అభివృద్ధి చేస్తున్నట్లు సీనియర్ అధికారి తెలిపారు.

## మోడీతో ఆన్‌లైన్ గేమర్స్ సమావేశం.



దేశంలో, ప్రపంచంలో డిజిటలైజేషన్‌తో ఈ-గేమింగ్ ప్రత్యేక వర్గం అభివృద్ధి చెందింది. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలో ఈగేమింగ్ ట్రెండ్ కూడా వేగంగా పెరిగింది. అటువంటి పరిస్థితిలో గేమింగ్ ప్రముఖులు భారతదేశంలో ఈ-గేమింగ్ గురించి చర్చించడానికి, ప్రోత్సహించడానికి పలువురు ఆన్‌లైన్ గేమర్స్ ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు. ఈ సందర్భంగా మోడీతో గేమింగ్స్‌కు సంబంధించి పలు విషయాలపై చర్చించారు. అలాగే గేమర్స్ కూడా మోడీతో పలు గేమ్స్ సైతం ఆడారు.మోడీని కలవడానికి గేమింగ్ సెలబ్రిటీలలో చాలా ఉత్సాహం కనిపించింది. యువకులు, ఇ-గేమింగ్‌లో నిపుణులు, తమను కలవడానికి సమయాన్ని వెచ్చించినందుకు, వారి ఆలోచనలను పంచుకున్నందుకు ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు. దీనితో వేగవంతమైన దేశ అభివృద్ధి, భారతదేశం నిరంతర పురోగతిపై యువత ప్రధానికి సంతోషం వ్యక్తం చేశారు. వారితో స్నేహపూర్వకంగా సమావేశమైన ప్రధాని మోడీ.. యువత ఆలోచనలకు అభినందించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వీడియో ఏప్రిల్ 13న ప్రధాని మోడీ యూట్యూబ్ ఛానల్‌లో ప్రసారం కానుంది.

# ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే మేకపాటి మణిమంజరమ్మ.



ఆత్మకూరు (ఇదినిజం ప్రతినిధి ):నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి సతీమణి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాతృమూర్తి మేకపాటి మణిమంజరమ్మ శుక్రవారం సాయంత్రం మున్సిపల్ పరిధిలోని మాతమ్మ తల్లి దేవస్థానం, పోలేరమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# సీయం జగన్ తోనే రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే మేకపాటి

గోవిందంపల్లి, పాతాళపల్లిలో ఎన్నికల ప్రచారం.



మర్రిపాడు //అనంతసాగరం (ఇదినిజం ప్రతినిధి ):ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందేందుకు ప్రజలంతా జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించి గెలిపించాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి అనంతసాగరం మండలం గోవిందంపల్లి, పాతాళపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గత ఐదు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అందచేసిన సంక్షేమాన్ని వివరించారు. అనంతరం మ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ఐదేళ్లో ప్రజలకు ఇచ్చిన హామిలను పూర్తిస్థాయిలో అమలు చేశారని వివరించారు. భవిష్యత్తు మరిన్ని సంక్షేమ పథకాలతో పేదలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే జగనన్న లక్ష్యమని పేర్కొన్నారు. పాతళపల్లి పంచాయతీ పరిధిలో గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో రూ. 8.71 కోట్ల నిధులు ప్రజలకు అందచేయడం జరిగిందని, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ. 23లక్షలు అభివృద్ధి పనులకు కేటాయించామని అన్నారు. జగనన్న లే అవుట్ ద్వారా 22 మందికి ఇంటి ప్లాట్లు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ప్రజలు తెలిపిన రెవెన్యూ సమస్యల్లో అత్యధిక భాగం పూర్తి చేసినట్లు వివరించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు మా దృష్టికి తీసుకొచ్చిన గోవిందంపల్లి కమ్యూనిట్ హాల్ నిర్మాణం, లైబ్రరి, మిల్క్ చిల్లింగ్ సెంటర్, డిజిటల్ లైబ్రరి, శ్మశానవాటికకు ప్రహరీగోడ, లైబ్రరి బిల్డింగ్ నిర్మాణం తదితర మౌళిక సదుపాయాలను పూర్తి చేస్తామని వివరించారు.ప్రతి గ్రామంలో శాశ్వత ప్రభుత్వ భవనాల నిర్మాణాలు పూర్తి చేశామని, గ్రామ పరిపాలనతో ప్రజలకు గ్రామస్థాయిలోనే సమస్యలను పరిష్కరించడం జరిగిందని వివరించారు. జగనన్న హయాంలో రూ. 10కోట్ల మేర అభివృద్ధిని అందచేస్తే చంద్రబాబునాయుడు హయాంలో రూ. 40లక్షలు మాత్రమే అందించారని, పదింతలు కంటే అధికంగా అభివృద్ధి చేశామని వివరించారు.మీ ఓటే మీ భవిష్యత్తును నిర్ణణిస్తుందని, ప్రతిఒక్కరూ జగన్నన సారధ్యంలో మీ ముందుకు వచ్చామని అన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా ఎంపీ విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు ఎమ్మెల్యేగా తనను వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటితో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తామని, ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే జైలు శిక్ష .రామగుండం ట్రాఫిక్ సీఐ రాజేంద్రప్రసాద్..



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తులకు ఆల్కహాల్ పర్సెంటేజ్ ఎక్కువ వచ్చిన మరియు 2వ సారి పట్టుబడిన జైలు శిక్ష తప్పదు. రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామగుండం ట్రాఫిక్ సీఐ రాజేంద్రప్రసాద్ గారి ఆధ్వర్యంలో గత కొంతకాలంగా నిర్వహించిన డ్రంక్%ఎ%డ్రైవ్ లో పట్టుబడిన మందుబాబులకు ఈ రోజు రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వలన జరిగే ప్రమాదాల గురించి వారికి వివరించారు.మద్యం సేవించి వాహనం నడపు వారు మానవబాంబు తో సమానం అని మద్యం సేవించిన వారు సరియైన స్పృహలో ఉండకపోవడం వలన వారికి వాహనము పై అదుపు ఉండదు. కావున ప్రమాదాలు జరిగే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. మందుబాబులు చేసే డ్రైవింగ్ వలన వారే కాకుండా ఎటువంటి తప్పు చేయని మిగితా అమాయక ప్రయాణికులు లేదా పాదచారులు ప్రమాదంలో వికలాంగులుగా, లేదా మరణించడం జరుగుతున్నది. తద్వారా వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంటుంది. ఇంటి పెద్దదిక్కు రోడ్డు ప్రమాదంలో చనిపోవడం లేదా వికలాంగులుగా మారితే ఆ కుటుంబం వీధిన పడుతుంది. కావున వాహనం నడిపే వారు చాలా బాధ్యతగా నడపవలసి ఉంటుంది. ఇంటి దగ్గర మన కుటుంబ సభ్యులు మన కోసం ఎదురుచుస్తూన్నారు అనే విషయాన్ని వాహనదారులు గుర్తుంచుకొని తమ ప్రయాణాన్ని మొదలుపెట్టాలి. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేయడం తో పాటు లైసెన్సు రద్దుకు సిఫారసు చేస్తాన్నామని, వారు జరిమానాలతో పాటుగా జైలు శిక్ష కూడా అనుభవించాలిసి వస్తుందని హెచ్చరించారు. కౌన్సెలింగ్ అనంతరం గోదావరిఖని 2%అఎ% అడిషనల్ మేజిస్ట్రేట్ గారి ముందు 24 మందిని డ్రంక్ అండ్ డ్రైవర్స్ ని హాజరుపరచగా ఒక్కొక్కరికి 2000 చొప్పున మొత్తం 48,000 రూపాయల జరిమానా విధించారు:

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు మరియు అర్థశాస్త్ర విభాగమధ్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగిందని ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశం తెలిపినారు. 19వ శతాబ్దంలో కులము, మతవ్యవస్థలకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల సమాన హక్కులను కాపాడుటకు, వారి అభ్యున్నతికి నిరంతరము కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని తెలిపినారు. అణగారిన వర్గాల కు సమాన హక్కులను కల్పించడానికి తన మిత్రులతో కలిసి సత్యశోధకు సమాజ్ ను ఏర్పాటు చేసి, సమాజంలో సమానత్వాన్ని కాపాడడానికి, అంటరానితనం, కుల వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడుతూ సమాజంలోని సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి నిరంతరం కృషి చేస్తూ తన జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలిపినారు. మహిళలు, బాలికలు అణగారిన వర్గాలకు విద్యను అందించుటకు నిరంతరము కృషి చేయడమే కాక మొట్టమొదట పూణేలో బాలిక విద్యాలయాన్ని ఏర్పాటు చేసినటువంటి వ్యక్తి పూలే అని, అతని ఆశయాలు, ఆలోచనలు సమాజం పట్ల అతనికి ఉన్న దృక్పదాలు నేటి యువతకు ఆదర్శమనీ, పూలే యొక్క ఆదర్శాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత యువతదేనని తెలిపినారు. సమాజంలో క్షుద్ర వర్ణాల హక్కుల కొరకే పోరాటం కాక అగ్రవర్ణాల వితంతు వివాహాల కొరకు నిరంతరంగా కృషిచేసిన సమజవాది మహాత్మా పూలే అని తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీశ్వర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో పాల్గొన్న: ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి



**ఎమ్మెల్యే: సునీత లక్ష్మారెడ్డి**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ వెల్దుర్తి న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని వెల్దుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వెల్దుర్తి ఉమ్మడి మండల పరిధిలోని కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి వారికి అండగా నిలుస్తానని తెలిపారు, ఉమ్మడి మెదక్ జిల్లాలో తనకు ఎంతగానో పట్టు ఉందని ప్రజల సమస్యల పై అవగాహన ఉందని వారి సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని వెంకటరామిరెడ్డి తెలిపారు. కార్యకర్తలు గ్రూపు తగాదాలను పక్కనపెట్టి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలకు అండగా పార్టీ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకలు అమలు చేస్తామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. రైతులు పంట నష్టపోయి ఎంతో ఇబ్బంది పడుతున్న వారికి భరోసా కల్పించడంలో కాంగ్రెస్ నాయకులు విఫలమయ్యారని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల పంట నష్టపోయిన అధికారంలో ఉన్న కాంగ్రెస్ మాత్రం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు బీఆర్ఎస్ ద్వారానే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి ,%గ్రుజ% రమేష్ గౌడ్, సింగేపల్లి గోపి మాసాయిపేట మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్ర గౌడ్ శివంపేట్ ఎంపీపీ హరికృష్ణ . ఎంపిటిసి మోహన్ రెడ్డి, మాజీ మెదక్ మార్కెట్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ కౌడిపల్లి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఇతర సర్పంచులు పాల్గొన్నారు

# పవిత్ర రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొన్న- బిసివై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.



సదాశిపుదు వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా, నదాశివపేట వట్టణ ఏఐఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా గారి ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు నిర్వహించారు. రంజాన్ పండుగ ను పునస్కరించుకొని బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ గారిని ఆహ్వానించారు.ఆత్మీయ భావంతో సుఖ సంతోషాలతో అక్కడికి విచ్చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో సమయాన్ని గడిపారు. ఈ సందర్భంలో బిసివై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పవిత్ర రంజాన్ పండుగను పునస్కరించుకొని తన స్వగ్రామంలో గల సదాశివపేట పట్టణ ప్రముఖ మైనారిటీ లీడర్లను అలైబలైతో కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ప్రముఖ మైనార్టీ నాయకులతో ముఖ్యమైన చర్చలు జరపడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అలనాటి కాలం నుండి హిందూ , ముస్లింలు అన్నదమ్ముల వలె , ఆత్మీయ సోదర భావంతో మెదులుతూ సుఖ సంతోషాలతో తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే పండుగ పవిత్ర రంజాన్ పండుగ అని తెలియజేశారు. ఈ యొక్క రంజాన్ పండగ వేడుకల్లో సదాశివపేట పట్టణ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు సకినాల కృష్ణ, లింగం, కుశాల్ గౌడ్, నర్సింలు, వెంకట్, భీమన్న, ఫోటోగ్రాఫర్ రాము,జిల్లా బీసీ సంఘం నాయకులు జి శంకర్ గౌడ్, మరియు ప్రముఖ మైనారిటీ లీడర్లు,మహమ్మద్ రియాజ్, మహమ్మద్ లతీఫ్, మహమ్మద్ ఖలీల్ మరియు అధిక సంఖ్యలో మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# నయాబ్ డెవలపర్స్ మహమ్మద్ వాజిద్ గారితో పవిత్ర రంజాన్ పండుగను జరుపుకున్న-బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతిని: సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో నయాబ్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ మహమ్మద్ వాజిద్ తన స్వగృహమునకు పవిత్ర రంజాన్ పండుగను పునస్కరించుకొని బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ను ఆహ్వానించారు. నయాబ్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ మహమ్మద్ వాజిద్ పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మధురానుభూతితో కూడిన సోదర భావంతో, స్నేహభావంతో, బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ను ఇంటికి ఆహ్వానించి పవిత్ర రంజాన్ పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంలో పవిత్ర రంజాన్ పండుగను పునస్కరించుకొని బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మన ఆలోచన విధానం బాగుంటే, మన ఆశయాలు బాగుంటే, విజయం అదంతట అదే వస్తుందని అందుకు ప్రతిరూపకంగా ఆత్మీయ స్నేహితుడైన, సోదరుడైన నయాబ్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ వాజిద్ అని పవిత్ర రంజాన్ సందర్భంగా తెలియజేశారు.అదేవిధంగా ఆ అల్లా నయాబ్ డెవలపర్స్ అండ్ రియల్ ఎస్టేట్ వాజిద్ ను సుఖ సంతోషాలతో , దినదిన అభివృద్ధి పథంలో ఉండే విధంగా వారిని వారి కుటుంబ సభ్యులను చూడాలని పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తారా కళాశాలలో ఈనెల 16న మెగా రక్తదాన శిబిరం



సదాశివపేట వాసు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు, ఎన్సిసి, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టరేట్, హైదరాబాద్ మరియు ఎన్ఎస్ఎస్ సెల్, ఉస్మానియా విశ్వవిద్యాలయము వారి ఆదేశాల మేరకు తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఈ నెల 16న మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఏ వెంకటేశం తెలిపినారు రక్తదానం మహాదానమని, రక్తాన్ని దానం చేసి పదిమంది ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో తారా కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని సంగారెడ్డి జిల్లా ఆసుపత్రి వారి సహకారంతో ఈనెల 16న నిర్వహిస్తున్నామని, ఈ రక్తదాన శిబిరంలో ఎవరైనా పాల్గొనవచ్చని, యువత ,ప్రజలు, కళాశాల విద్యార్థులు ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరినారు. ఎండాకాలంలో వివిధ వ్యాధులతో రక్తము కొరత వల్ల అనేక మంది చిన్న పిల్లలు మరణాల బారిన పడుతున్నారని ,వారిని రక్షించాలని ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపినారు. రక్త దానము చేయడం వల్ల ఎటువంటి నష్టము జరగదని, 6 గంటలలోపు కొత్త రక్తము శరీరంలో ఉద్భవిస్తుందని అదేవిధంగా రక్తదానం వల్ల పదిమంది ప్రాణాలను కాపాడిన వారమైతామని, కావున రక్తాన్ని దానం చేసి ప్రాణాలను కాపాడదామని తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ పద్మజ డాక్టర్ సిద్ధులు డాక్టర్ అభిజిత్ శివ దీప్తి ఎన్సిసి అధికారి డాక్టర్ మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని సన్మానించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ , మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నర్సారెడ్డి భూపతి రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ : శుక్రవారం టీపీసిసి ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి,ఆవుల జగన్ యాదవ్,వెంగయ్య చౌదరీ,ఆవుల జగదీష్ యాదవ్ , నాగరాజ్ యాదవ్,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా,సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా,తలారి సాయి ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి,శ్రీ హర్ష ఆమంచి,మురిగేశ్,ఉదయ్, సురేంద్ర కుమార్ యాదవ్,ఆయా డివిజన్ల ఇతర ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి పార్టీలో చేరిన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ పాత మరియు కొత్త నాయకులందరూ సమన్వయంతో పనిచేసి మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# సంగారెడ్డిలో ఎల్లుండి మహా ర్యాలీబీ జగ్గారెడ్డి మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలో ఈనెల 14వ తేదీన అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహా ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే డిసిసిబి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఎల్లుండి ఆదివారం సాయంత్రం 4:30 గంటలకుసంగారెడ్డిలో ఎల్లుండి మహా ర్యాలీబీ జగ్గారెడ్డి మాజీ ఎమ్మెల్యే టిఎస్ఆర్ గార్డెను సంగారెడ్డి పాత బస్టాండ్ వరకు విగ్రహం వరకు ర్యాలీ జరుగుతుందన్నారు అందుకే సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

# సంగారెడ్డి 14న రన్ సర్ అంబేద్కర్ జయప్రదం చేయాలి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈనెల 14న సంగారెడ్డి లో నిర్వహించి అంబేద్కర్ను జయప్రదం చేయాలని అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు కొండపూర్ జగన్ కోరారు. సంగారెడ్డి లోని కార్యాలయంలో శుక్రవారం కరపత్రాలను విడుదల చేశారు జగన్ మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు ప్రభుత్వ అత్యధిక గ్రామంలో మంచి పాత బస్టాండ్ వరకు కార్యక్రమంలో జరుగుతుందని చెప్పారు పాల్గొనాలని కోరారు



# రంజాన్ పర్వదినం సందర్భంగా ఘనాపూర్ మసీదు లో ప్రత్యేక ప్రార్ధనలు పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్ లు,నాయకులు



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం రోజున తూప్రాన్ మండలం ఘనపూర్ గ్రామ మసీద్ లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు లు మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించి ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్–ఉల్–ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని, రంజాన్ పండుగ సందర్భంగా యావత్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు , ముస్లిం సోదరులు మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ అవినీతి సొమ్ముతో గెలవాలనుకుంటున్నారు



**–బి ఆర్ ఎస్ ను గెలిపిస్తే బిజెపికి తాకట్టు పెడతాడు.**
**–అవినీతి సొమ్ముతో గెలవాలని చూస్తున్నారు.**
**–బి ఆర్ ఎస్ కు ఓటు అడిగే నైతిక హక్కు లేదు.**
**–14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం.**
**–నీలం మదులు గెలిపించి రాహుల్ గాంధీకి కానుకగా ఇవ్వాలి.**
**–దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ.**

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ //పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే బిజెపి కి తాకట్టు పెడతాడని దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సమావేశానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపీ స్థానాల్లో 14 ఎంపీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు మెదక్ పార్లమెంటు స్థానంలో బీసీ బిడ్డ నీలం మదు ముదిరాజు ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపీ అభ్యర్థిగా పోటీలో నిలిపినందున ఈ ప్రాంతంలోని బీసీలు ఇకపై నీలం మదు ను గెలిపించాలన్నారు. బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేస్తే బిజెపి పార్టీకి ఓటు వేసినట్లేనన్నారు మెదక్ పార్లమెంటు నియోజకవర్గంలో అసెంబ్లీ స్థానాల్లో ఎడు అసెంబ్లీ స్థానాలు ఉండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆరు స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఉన్నారని ఒక్క స్థానంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఉన్నందున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నీలం మధును గెలిపిస్తే ఏడు నియోజకవర్గాల్లో అభివృద్ధిని చేసి చూపిస్తాడని అన్నారు బీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలుపరచలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిందని అన్నారు అనంతరం ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనను ప్రజలు ఎంపీగా గెలిపిస్తే పార్లమెంటులో చర్చించి అధిక నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు మెదక్ ఎంపీ స్థానం నుంచి కాంగ్రెస్ అధినేత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ గెలుపొంది ప్రధానమంత్రి అయినా ఎంపీ స్థానం నుంచి తను ఎంపీగా నిలబడే అవకాశం దక్కడం నా పూర్వజన్మ సుకృతమని అన్నారు బీసీ బిడ్డనైన తనను అందరూ ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో మెదక్ ఎంపీగా గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నిర్మల జయప్రకాశ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మెదక్ పార్లమెంట్ మహిళా ఇన్చార్జి సుజాత,నాయకులు సువాసిని రెడ్డి, కరుణాకర్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, నవీన్ గుప్తా, మల్లేశం, మణిదీప్, అశోక్, రిజ్వాన్, హంసి బాయ్ తదితరులు పాల్గొన్నారు

# రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో గ్రంథాలయానికి ఉచితంగా పుస్తకాల వితరణ



ఆర్మూర్ ఏప్రిల్ 12, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పట్వారి గోపికృష్ణ అధ్యక్షతన ఆర్మూర్ పట్టణంలోని గ్రంథాలయానికి పోటీ పరీక్షల నిమిత్తం డీఎస్సీ, టెట్, గ్రూప్స్, ఐసెట్, వివిధ పోటీ పరీక్షలకు అవసరమగు పుస్తకాలను ఉచితంగా గ్రంథాలయంనకు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు పట్వారి గోపికృష్ణ మాట్లాడుతూ ఆర్మూర్ వాసి మా సోదరీమణి అమెరికా లో స్థిరపడిన డాక్టర్ ప్రమీల మా రోటరీ సేవలను చూసి తమ వంతు ఆర్థిక సహాయం అందించడం జరిగింది . ఈ సహాయాన్ని ఆర్మూర్ గ్రంథాలయంలోని పాఠకులకు పోటీ పరీక్షల నిమిత్తం 7000/– విలువగల పుస్తకాలను అందజేయడం జరిగింది. వీటిని చదివి మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత ఉద్యోగాన్ని సాధించి దేశానికి సేవ చేయాలని కోరారు. ఈ సందర్భంగా కార్యదర్శి పట్వారి తులసి మాట్లాడుతూ గ్రంథాలయానికి తమ వంతు సేవలు ఎల్లప్పుడూ చేస్తూ ఉంటామని గ్రంథాలయం యొక్క అభివృద్ధి ఆర్మూర్ మరియు జిల్లా అధికారులు శ్రద్ధ చూపి వారికి అవసరమయ్యే వసతులను పూర్తిగా సమకూర్చి పాఠకులకు ఉన్నత స్థానంలో నిలిచే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి లక్ష్మీనారాయణ రోటరీ మాజీ అసిస్టెంట్ గవర్నర్ పద్మ మురళి విజయసారధి,మాజీ అధ్యక్షులు ప్రవీణ్ పవార్, రోటరీ సభ్యులు మానస గణేష్ , చౌటి లింబాద్రి, వినాయక్, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



ఆర్మూర్ ఏప్రిల్ 12 వాస్తవ తెలంగాణ న్యూస్ :శుక్రవారం రోజున డొంకేశ్వర్ మండలం జిజి నడకూడా గ్రామనికి చెందిన మాజీ బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు గైన్ల రాజేశ్వర్, బి.ఎస్.పి పార్టీ మాజీ నందిపేట్ మండల జనరల్ సెక్రెటరీ ముప్పని గంగారాం ,చిన్నాయనం బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు పూస భారత్ కుమార్ , బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కుర్మె పోతన్న , మరడి కుర్మె భోజన్న ,బిజెపి నాయకులు కొత్తూరు సాయికుమార్ , ఎర్రోళ్ల ప్రసాద్ ,సంద సయేదర్ , వీరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు డొంకేశ్వర్ మండల కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డం చిన్న రెడ్డి మరియు సీనియర్ నాయకులు మేకల పెద్ద భోజన్న మరియు సీనియర్ నాయకులు బొంగోని రాజా గౌడ్ ఆధ్వర్యంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

# ప్రభుత్వ కాలేజీలో 42 మంది విద్యార్థులు ఫెయిల్

చేజర్ల ఏప్రిల్ 12 (ఇదినిజం ప్రతినిధి) మండల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 43 మంది విద్యార్థులు చదువుతున్నారు. అందులో మొదటి సంవత్సరంలో ఒక్క విద్యార్థి మాత్రమే పాసయ్యారు.మిగతా 42 మంది విద్యార్థులు పెయిల్ అవ్వడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది.గతంలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రస్తుతం విద్యార్థుల భవితవ్యం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది.ఇది ప్రభుత్వ అధ్యాపకుల నిర్లక్ష్యానికి కారణమా లేక విద్యార్థులు చదువుల పట్ల ఆసక్తి చూపలేదా అనేది వారికే తెలియాలి.విద్యార్థుల పట్ల అధ్యాపకులు శ్రద్ధ చూపలేదని మండల ప్రజల్లో బలంగా వినపడుతుంది.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల మెరుగైన విద్యను అందించాలని పదే పదే చెబుతున్న ఇక్కడ మాత్రం ఎందుకో 42 మంది విద్యార్థులు పెయిల్ అవ్వడం కాలేజీ పతనానికి మొదటి మెట్టుగా మండల ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారు. మొదటి సంవత్సరం ఆ విధంగా ఉంటే ఇక సీనియర్ ఇంటర్ నందు మొత్తం 27 మంది విద్యార్థులు ఉండగా అందులో 14 మంది పాసయ్యారని ప్రిన్సిపాల్ జి దుర్గాప్రసాద్ తెలిపారు.సీనియర్ ఇంటర్ ఎంపీసీ నందు ఏ.అనూష 717 మార్కులు సంపాదించింది.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన జయప్రదంచేయండి



కూసుమంచి వాస్తవ తెలంగాణ: రేపు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10గంటలకు తిరుమలాయపాలెం మండలం హైదర్ సాయిపేటలో జరిగే శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 01.00గంట వరకు కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మధ్యాహ్నం 03.30గంటల నుంచి సాయంత్రం 06.00గంటల వరకు కొత్తగూడెం విద్యానగర్ లోని క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# కాంగ్రెస్ పార్టీ లోనికి సుంకె శ్రీనివాస్



ఆర్మూర్ ఏప్రిల్ 12 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలోని విద్యా నగర్ కాలనీ లో గల పివీఆర్ భవన్లొ తెలంగాణ జన జాగృతి సమితి పార్టీ రాష్ట్ర వ్యవస్థాపకులు సుంకె శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధికి ఆకర్షితులై ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్బంగా సుంకె శ్రీనివాస్ మాట్లాడుతు రాబోయె ఎం పి ఎలక్షన్ లొ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎం పి. అభ్యర్థి విజయానికి నా వంతు సహకారం అందిస్తాను. త్వరలో నేను స్థాపించిన తెలంగాణ జన జాగృతి సమితి పార్టీ హైదరాబాద్ లోని సి ఎం రేవంత్ రెడ్డి ఆద్వర్యంలొ పార్టీ విలీన కార్యక్రమం కలదు.

# బీజేపీ ఖేడ్ సమన్వయ కమిటీ ఎన్నిక



**ఎంపీ బీబీ పాటిల్**

వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సమన్వయ కమిటీని ప్రకటించినట్లు ఎంపీ బీబీ పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.బీజేపీ నారాయణఖేడ్ నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు గా ఎంపీ బీబీ పాటిల్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి లను ఎన్నుకున్నట్లు ఎంపీ పేర్కొన్నారు.అదేవిధంగా మండల స్టీరింగ్ కమిటీల వివరాలను ఆయన వెల్లడించారు.నారాయణఖేడ్ మండలం నుంచి బీజేపీ ఖేడ్ మండల అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ముత్యాల సురేష్, నారాయణ ఖేడ్ రూరల్ నుంచి రూరల్ అధ్యక్షులు దశరథ,మాజీ సర్పంచ్ శేరి రామకృష్ణ, కల్హేర్ మండలం నుంచి మండలం అధ్యక్షులుఅనిల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎం నరేందర్ రెడ్డి, నిజాంపేట్ మండలం నుంచి మండల అధ్యక్షులు కృష్ణ,బాబ్యా నాయక్,శంకరం పేట్ మండలం నుంచి మండల అధ్యక్షులు కోన విఠల్, హొసీహెచ్ అనిల్ కుమార్ హొ, మానూర్ మండలం నుంచి బీజేపీ మండల అధ్యక్షులు ఈశ్వరప్ప, నిజానంద రెడ్డి, సిర్గాపూర్ మండలం నుంచి మండలం నుంచి మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివాజీ రావు పాటిల్, కంగ్టి మండలం నుంచి మండల అధ్యక్షులు మహాదేవ్,సిద్ధారెడ్డి, నాగల్ గిద్ద మండలం నుంచి మండల అధ్యక్షులు రాజశేఖర్,ఎస్ మెహన్ రెడ్డి లను ఎన్నుకున్నట్లు ఎంపీ బీబీ పాటిల్ పేర్కొన్నారు.

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.State 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850